# వ్యక్తిగత మరియు సంస్థాగత విలువలు

వ్యక్తిగత మరియు సంస్థాగత విలువల గురించి తెలుసుకోనేముందు కొన్ని విషయాలను పరిశీలిద్దాము.

మీకు ఇష్టమైన హీరో యొక్క సినిమా విడుదలైనదదనుకుందాము. మొదటి సినిమా మొదటి ఆట చూడాలని మీకు అనిపించింది . కాని అప్పటికే టికెట్సన్నీ అమ్ముడవడము చేత టికెట్ కౌంటర్ మూసివేసారు. కాని ప్రక్కన బ్లాక్ లో టికెట్లు అధిక ధరకు దొరుకుతున్నాయి . బ్లాక్ లో కొనడము నిషిద్ధము.

అర్ధరాత్రి రోడ్ క్రాస్ దగ్గర ఒక వ్యక్తి రెడ్ సిగ్నల్ పడ్డప్పటికీ దాటుతూ వెళ్ళిపోయారు . వారిని చూసి మీరు కూడా సిగ్నల్ దాటి వెళతారా లేక ఆకుపచ్చ సిగ్నల్ వచ్చే వరకు ఆగుతారా .

మీరు ప్రయాణము చేస్తూ ఒక రోడ్ ప్రక్కన ఉన్న టీ కొట్టుకు టీ త్రాగడానికి వెళ్లారు. ఒక పది సంవత్సరాల వయసు గల పిల్లవాడు ఆ హోటల్ లొ పనిచేస్తున్నాడు .అప్పుడు మీరు హోటల్ యజమాని దగ్గరికి వెళ్లి ఇలా పిల్లలతో పని చేయించకూడదు. అది చట్ట రీత్యా నేరము. ఆ పిల్లవాడిని స్కూలుకు పంపమని చెపుతారా ? నా కెందుకులే అని వెళ్లిపోతారా ?

మీరు ఒక లోకల్ బస్సులొ కూర్చొని ప్రయాణిస్తున్నారు . అక్కడే ఒక ముదుసలి వ్యక్తి కర్ర సహాయముతో నిలబడి ప్రయాణిస్తున్నారు. అలాంటి సమయములో మీరు ఏమి చేస్తారు. లేచి నిలబడి మీ సీటును ఆ వ్యక్తికి ఇచ్చి కూర్చోమని చెపుతారా? లేక నా కెందుకు లెమ్మని ఊర్కొంటారా?

కొంత మంది యువకులు బస్సు స్టాప్ దగ్గర బస్సు కొరకు వేచి చూస్తున్న అమ్మాయిని ఆటపట్టిసున్నారనుకుందాము. అక్కడ ఉన్న మీరు ఆ యువకులను అలా చేయకూడదని వారిస్తారా? నాకు ఎందుకు లెమ్మని ఊరుకుంటారా?

తినిపారేసిన అరటి తొక్క రోడ్ పైన పడి ఉన్నది. మీరు అలా ప్రక్కన వెళుతూ చూస్తారు. అప్పుడు ఆ అరటి తొక్కను తీసి ప్రక్కన ఉన్న చెత్త బుట్టలో వేస్తారా లేక నాకు ఎందుకు లెమ్మని అలా వదలి వేస్తారా?

మీరు ఒక మిత్రునికి ఫలానా స్థలము లో కలువమని ఒక సమయము ఇచ్చారు. కాని ఆ సమయానికి రావడము మీకు కుదరని పక్షములో మీరు వారికి ఆలస్యము అయ్యే విషయము తెలియ జేస్తారా లేక వదలి వేస్తారా ?

పై ప్రశ్నలన్నింటికి ఆయా వ్యక్తులు పాటించే విలువలను బట్టి సమాధానము ఉంటుంది.

ఈ మాడ్యులే ను మూడు యూనిట్ లుగా విభజించవచ్చు.

1. వ్యక్తి గత విలువలు ( personal values )
2. సంస్థాగత విలువలు (organisational Values)
3. సంస్థాగత విలువలు మరియు వ్యక్తి గత విలువల మధ్య సమన్వయము(Being aligned between organisational and personsal )

**విలువలు : ఒక వ్యక్తి ఇలా చేస్తే మంచిది, ఇలా చేస్తే చెడు అనే వ్యక్తీకరణలను విలువలు అంటాము . వాటిని వ్యక్తిగత విలువలుగా మరియు సంస్థాగత విలువలుగా వర్గీకరించవచ్చు.**

మన జీవితాన్ని ఒక అర్థవతమైనదిగా తీర్చిదిద్దే నమ్మకములు లేదా అభిప్రాయాలను విలువలు అని మహాత్మా గాంధీ గారు అన్నారు. ఒక వ్యక్తి తానూ నిర్ణయము తీసుకోనుటకి మార్గము తెలిపే మార్గ నిర్దేశాకాలే విలువలు . ఒక వ్యక్తి తను పాటించే విలువల వల్ల తెలుసుకోబడడమో లేదా గుర్తించబడడమో జరుగుతుంది . ఈ విలువలనునవి శారీరకమైన,ఆధ్యాత్మికమైన, మానసికమైన ,వృత్తిపరమైన ,ఆర్థికపరమైన ,కుటుంబపరమైన మరియు సామాజిక పరమైనవి కావచ్చును .

ఈ విలువలనునవి ఒక వ్యక్తి తను సరియైన మార్గాని ఎంచుకోవడానికి దోహదపడే మార్గ నిర్దేశకాలుగా సహాయపడతాయి. మన పరిసరాల నుంచి ఈ విలువలు గత కాలాల నుంచి అభివృద్ధి పరచబడుతూ ఉంటాయి.

మన చుట్టూ ఉండే ఇతరులు ముఖ్యంగా పెద్దలు , మిత్రులు లేదా మార్గదర్శకులు మరియు సమాజము చేస్తున్న వాటిని చూస్తూ నేర్చుకుంటాము.

ఇవి మన చుట్టూ ఉండే సమాజమునకు ఆమోదయోగ్యమైనవిగా అంగీకరించబడి కాల మాన పరిస్థితులను బట్టి అభివృద్ధి చెందబడి ఉంటాయి.

అంగీకార యోగ్యమైన వ్యక్తిగత విలువలు ఈ విధంగా ఉన్నాయి.

Cleanliness- పరిశుభ్రత,Committment- నిబద్దత ,Equality- సమానత్వము Fairness- నిష్పక్షపాతము ,Genorosity- ఉదారత ,Honesty- నిజాయితి, Loyalty- విశ్వసనీయత ,Humility- అణుకువ,Kindness- దయాగుణము ,Punctuality- సమయపాలన ,Respectfulness- గౌరవనీయత ,Tolerance- సహనము .

**పరిశుభ్రత:** శుభ్రతను పాటించే చర్య లేదా మురికిని దూరంగా పెట్టడము అని చెప్ప వచ్చు.

**నిబద్దత:** ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండుట.

**సమానత్వము:** సమాజములో అన్ని వర్గాల ప్రజలను సమమైన స్థానము లేదా సమాదరణతో చూడడమనే హక్కు కలిగి ఉండుట .

**నిష్పాక్షికత :** అందరి పట్ల సమముగా వర్తించడము.

**ఉదారత :** ధనాన్నిగాని, సమయాన్ని గాని ఇవ్వగలిగిన ఒకరి గుణము అని చెప్ప వచ్చు.

**నిజాయితీ :** నైతికత కలిగి ఉండుట ,చిత్తశుద్ధి ,నీతి వంతమైన ,ఋజువర్తన కలిగి ఉండడము .

**విశ్వసనీయత :** ఒక వ్యక్తి పట్ల లేదా ఒక విషయము పట్ల సంపూర్ణ మరియు స్థిరమైన మద్దతును కనపరుచుట అనవచ్చును .

**నమ్రత :** ఇతరుల వద్ద అణుకువ కలిగి ఉండుట .

**దయాగుణము :** సహృదయత ,విచక్షణ,మాననీయత ,సానుభూతి గుణములు కలిగి ఉండుట .

**సమయపాలన :** నిర్దేశిత సమయానికి కట్టుబడి ఉండే గుణము లేదా అలవాటు .

**గౌరవనీయత :** ఇతరుల అభిప్రాయాలపట్ల ఆదరణ లేదా మర్యాద కలిగి ఉండుట.

**సహనము :** ఇతరుల నమ్మకాలను లేదా ఆచరణలను గుర్తించుటకు సమ్మతించుట .

.

ఈ పరిశుభ్రత, నిబద్ధత ,సమానత్వము , ఉదారత్వము ,నిజాయితీ ,విశ్వషనీయత , అణుకువ ,దయాగుణము ,సమయపాలన, గౌరవ భావము మరియు సహనము కలిగి ఉండడమనేవి కొన్ని సాధారణ వ్యక్తిగత విలువల క్రిందికి వస్తాయి.

విలువలు తప్పొప్పులను వర్గీకరిస్తాయి. నిర్ణయాలకు, ఆచరణకు దిశానిర్దేశం చేస్తాయి. ఆలోచనలకు ఆచరణ నిస్తాయి. చర్యలకు ప్రేరణనిచ్చి ప్రాధమ్యాలను నిర్ణయిస్తాయి.

**సంస్థాగత విలువలు: (organisational values ) :**

ప్రభుత్వ ఉద్యోగములో ఇమిడి ఉండే సంస్థాగత విలువల గురించి తెలుసుకుందాము.

వ్యక్తిగత విలువలు మన ప్రవర్తనను నిర్దేశిస్తాయి మరియు మన చర్యలను నడిపిస్తాయి . వ్యక్తిగత విలువలు మన వ్యక్తిగత విషయాల నిర్ణయానికి పనికి వస్తాయి . ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసేటప్పుడు వ్యక్తిగత విలువలొక్కటే ఉంటే సరిపోదు, సంస్థాగత విలువలు కూడా ఉండాలి . సంస్థాగత విలువలనునవి ప్రాథమికంగా కాలాణుగతముగా రూపొందించబడి మరియు రికార్డు చేయబడిగాని, ప్రభుత్వ శాఖల ప్రచురణల ద్వారా కాని. భారత రాజ్యాంగము ద్వారా కాని , పై అన్నింటి ద్వారా కాని తీసుకురాబడ్డాయి..

ప్రభుత్వ ఉద్యోగులకు భారత రాజ్యాంగము ద్వారా సంస్థాగత విలువలు వచ్చాయి. ఇవి రాజ్యంగ పీటిక ద్వారా ఈ దిగువ సంస్థాగత విలువలు రూపొందించబడ్డాయి.

SOVEREIGNITY- సర్వసత్తాక స్వతంత్ర గణతంత్ర -ప్రజలే అంతిమ నిర్ణేతలు .

SOCIALISM- సామాజిక వ్యవస్థ – సామాజిక ఆర్ధిక సమానత్వము

SECULARISM-సర్వమత సమానత్వము –అధికారికంగా ప్రత్యేక మతమంటూ ప్రకటించ బడలేదు. ప్రజలు తమకు నచ్చిన ఏ మత విశ్వాసాలనైనా పాటించ వచ్చును .

DEMOCRACY-ప్రజాస్వామ్యము–అందరు వయోజన ప్రజలు తమకు నచ్చిన ప్రతినిధులను ఎన్నుకొనుటకు సమాన హక్కులు కలిగి ఉంటారు.

REPUBLIC-గణతంత్రత- రాజ్యాంగాధినేత ను ప్రజా ప్రతినిధులైన పార్లమెంటు సభ్యులు , శాసన సభ్యులు ఎన్నుకొంటారు.

JUSTICE- న్యాయము –కుల, మత , లింగ భేదాలు లేకుండా అందరికి సమ న్యాయము అందించే భాద్యత. సామాజిక అసమానతలను రూపుమాపుట మరియు పేదల సంక్షేమము కలిగించుట .

LIBERTY-స్వేచ్ఛ- హద్దులకు లోబడిన వాక్ స్వాతంత్ర్యము మరియు అభిప్రాయాలను వ్యక్తపరిచే స్వేచ్ఛ.

EQUALITY-సమానత్వము –చట్టము ముందు అందరు సమానము మరియు రక్షణకల్పించుట.

FRATERNITY-సౌభ్రాత్రుత్వం–భారతీయులందరితో సోదర సోదరీమణుల భావనతో వ్యవహరించుట .

**వ్యక్తిగత మరియు సంస్థాగత విలువల మధ్యన సమతూకము :** తమ ఉద్యోగ విధులు సులువుగా మరియు తృప్తికరంగా సాగుటకు మరియు ఒత్తిడిని తగ్గించుటకు వ్యక్తిగత మరియు సంస్థాగత విలువల మధ్యన సమ తూకము లేక సామరస్యత పాటించాల్సి ఉంటుంది. ఎక్కదయినా సమస్య పరిష్కారము ఒక ఉద్యోగి చేత కాకపోయి నచో తన పై అధికారి దృష్టికి తీసుకు వెళ్లి సలహా తీసు కొని తగు పరిష్కారము చేయాలి.

ఉద్యోగ నిర్వహణలో బంధుత్వము, వ్యక్తిగత అభిమానాలు ఉండకూడదు. ఎప్పుడు కూడా వక్తిగత విలువల కంటే కూడా సంస్థాగత విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలి .భారత రాజ్యాంగమునకు గౌరము ఇస్తూ రాజ్యాంగము ప్రకారముగా నడచుకోవాలి. సంస్థాగత విలువలను విస్మరిస్తే శిక్షలకు గురి అవుతారు . ప్రతి వారు తను పనిచేసే సంస్థతో సత్సంబంధాలు కలిగి ఉండాలి . సంస్థాగత విలువల పట్ల ఎక్కువ ప్రాధాన్యత చూపాలి.

నైతిక విలువలు వ్యక్తిగతంగాను, సంస్థాగతంగాను, సామాజికంగాను, వృత్తిపరంగానూ వుంటాయి. ఈ విలువలు అవసరాన్ని బట్టి, కాలానుగుణంగా మారుతూ ఉంటాయి. అయితే అన్ని కాలాలకు పనికివచ్చే విశ్వజనీనమయిన విలువలు కొన్నియుంటాయి. ఆ విలువలను మన ప్రవర్తనలో రోజువారిగా అలవర్చుకోవాలి. సామరస్యంతో, సేవాదృకృధంతో కూడిన విలువలు వ్యక్తికి, మరియు సంస్థకు అదనపు శోభనిస్తాయి.

## విలువల ప్రభావము:

తాను నమ్మిన విలువలను ఆచరణలో చూపించే వ్యక్తులు ఎటువంటి ప్రయత్నము, ఒత్తిడి, ప్రలోభాలు లేకుండానే ఇతరులు తమను అనుసరించేలా చేసుకోగలరు.

నమ్మిన విలువలకు ధృడంగా కట్టుబడిఉండడమంటే స్పష్టంగా కనిపించే మార్పు చేయగలిగిన సామర్థ్యం వున్నట్టే. ఇటువంటి వ్యక్తులు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారు. ఎవరు చేప్పకుండానే, తమకు తెలియకుండానే ఇతరులు ప్రభావిత మై వారితోపాటు నడుస్తారు.

విలువల ఆధారంగా వ్యక్తి సాధించే విజయాలు లేదా చేసే ప్రయాత్నాలు కూడా అనేక మందికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను స్ఫూర్తినిస్తాయి.

ఈ స్ఫూర్తి వారి మేధస్సును ఆక్రమించి చైతన్యాని కలిగిస్తుంది. ఆచరణకు పురికోల్పుతుంది. అంటే చైతన్యవంతమయిన ఆచరణతొ ఫలితాలను సాధిస్తుంది. ఒక వ్యక్తి చేసిన పనిలో పొందిన స్ఫూర్తి అనేక రకాల ఫలితాలను సాధించడానికి కారణం కావచ్చు. ఈ స్ఫూర్తి ప్రభావం ఎంత బలంగా ఉంటే అంత ఎక్కువగా మంచి ఫలితాలు లబిస్తాయి.

సాధారణంగా స్ఫూర్తి పొందినవారు స్ఫూర్తి నిచ్చే వ్యక్తుల ప్రవర్తన, అభివ్యక్తీకరణలను అనుకరిస్తారు. నిర్ణయాలు తీసుకుంటారు. తమ ప్రవర్తనలో అవాంఛనీయమైన, అసంబద్ధమైన అంశాలను తొలగించుకొని ముందుకు సాగుతారు.

తమకు లభించిన స్ఫూర్తి నుంచి సానుకూలమైన నిబద్ధతతో నిర్ణయాలు తీసుకుంటారు. వాటిని అమలు జరపడానికి అవసరమైన అవగాహన, నైపుణ్యం పెంపొందించుకోని సమర్థవంతంగా ఫలితాలు సాధిస్తారు.

జీవితంలో కీలక నిర్ణయాలు చేసేటపుడు, క్లిష్టమయిన పరిస్థితులను ఎదుర్కొం టున్నపుడు మన నైతిక విలువలు యిచ్చే ధైర్యం మనను ప్రభావితం చేసిన వ్యక్తులు, మనకు ఆలంబనగా నిలుస్తారు.

నైతిక విలువలతో కూడిన ప్రవర్తన వ్యక్తికి ఆత్మవిశ్వాసాన్నిస్తుంది. ప్రతికూల పరిస్థితులలో కూడా తట్టుకోగలిగే శక్తినిస్తుంది. ఖచ్చితమైన విలువలు కలిగిన వ్యక్తులు, సంస్థలు ఒక సమగ్రతను, సామరస్యాన్ని ఏర్పరుస్తారు.

విలువలు మంచి నిర్ణయాలు తీసుకోవడానికి దోహదపడుతాయి . విలువలపై ఆధారపడి వ్యక్తులు చేసే నిర్ణయాలు అందరికీ ఉపయోగకరంగా వుంటాయి.

జీవితంలో కీలక నిర్ణయాలు చేసేటపుడు, క్లిష్టమయిన పరిస్థితులను ఎదుర్కొంటున్నపుడు మన నైతిక విలువలు యిచ్చే ధైర్యం మనను ప్రభావితం చేసిన వ్యక్తులు, మనకు ఆలంబనగా నిలుస్తారు.